

2లో

## బాబు విడుదల కావాలని ప్రత్యేక పూజలు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 11 బుధవారం సంపుటి : 27 సంచిక : 223



# మంత్రికి స్థాన చలనం తప్పదా..?

## - అజితారావు వైపు అధిష్టానం చూపు?

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)



రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి సురేష్ వచ్చే ఎన్నికల్లో కొత్త ప్లేస్ చేసుకోవాల్సిందే నా? వైసిపి అధిష్టానం యర్రగొండపాలెం నియోజకవర్గం లో జరుగుతున్న పరిణామాలపై సీరియస్ గా ఉందా.. అమరావతి నుంచి వచ్చే సమాచారం ప్రకారం అజితారావు వైపు అధిష్టానం చూస్తుందని స్పష్టం అవుతోంది. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఐఆర్ఎస్ ఉద్యోగం వదులుకుని రాజకీయాల్లోకి వచ్చిన మంత్రి ఆదిమూలపు సురేష్ ఇప్పటికి రెండు సార్లు వైపాలెంనుంచి, ఒకసారి ఎస్ఎన్ పాడు నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. మార్కాపురంలో విద్యాసంస్థల అధినేతగా ఉన్న ఆయనకు ఈ ప్రాంతంతోనే సంబంధాలు ఎక్కువ. రైల్వేశాఖలో ఉన్నతాధికారిగా పనిచేసిన ఆయన 2009 ఎన్నికలకుముందు కాంగ్రెస్ పార్టీలో చేరి వైపాలెం నుంచి పోటీచేసిగెలుపొందారు. ఆ తర్వాత రాజకీయ పరిణామాలతో జగన్ సారధ్యంలోని వైసీపీలో చేరారు. 2014 లో కూడా ఆయన వైపాలెం టికెట్ ఆశించగా, జగన్ సంతనూతలపాడు టికెట్ ఇచ్చారు. ఆ సమయంలో సీనియర్ నాయకులు, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎర్రగొండపాలెంకు డేవిడ్ రాజును సిఫార్సు చేయటం వల్లనే సురేష్ కు వైపాలెం కాదని ఎస్ఎన్ పాడు ఇచ్చారనేది జగమెరిగిన సత్యం. ఆయన ఎస్ఎనాడు ఎమ్మెల్యేగా ఉండగానే 2016లో చోటుచేసుకున్న రాజకీయపరిణామాల నేపథ్యంలో జగన్ ఇచ్చిన హామీ మేరకు తిరిగి వైపాలెం బాధ్యతలు చేపట్టారు. అక్కడ ఎమ్మెల్యేగా ఉన్న డేవిడ్ రాజు, టీడీపీలోకి వెళ్లడంతో సురేష్ కు, జగన్ ఎర్రగొండపాలెం బాధ్యతలు ముందుగానే అప్పగించారు. సీఎం సామాజిక వర్గంతో విభేదాలు...,గత ఎన్నికల్లో వైపాలెం నుంచి గెలుపొందిన సురేష్, జగన్ తొలి కేబినెట్ లోనే మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2లో

## జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

### - పిడి. శీనా రెడ్డి





అగ్ని న్యూస్, పెద్దారవీడు: జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన లభించింది అని ఎన్ఆర్ఈజీసీ పీడీ శీనారెడ్డి అన్నారు. మంగళవారం వైద్య శిబిరానికి వచ్చిన రోగులను అడిగి అందుతున్నసేవలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డ్వామా పిడి శీనారెడ్డి మాట్లాడుతూ గతంలో మాదిరిగా ఏ ఒక్కరూ పెద్ద వైద్యానికి ఇబ్బందులు పడకూడదనేదే సీఎం వైఎస్ జగన్ మోహన్రెడ్డి ఆలోచనగా పేర్కొన్నారు. ఈ మెడికల్ క్యాపుల ద్వారా ఏడు రకాల పరీక్షలు, 172 రకాల మందులు ఉచితంగా అందిస్తున్నామని 2లో

## దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడుదాం

### - టీడీపీ నేత కందుల



2లో

## బాబు విడుదల కావాలని ప్రత్యేక పూజలు

అగ్ని న్యూస్, త్రిపురాంతకం: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విడుదల కావాలని కోరుతూ స్థానిక అమ్మవారి ఆలయంలో టీడీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైపాలెం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బయటికి రావాలని, క్షేమముగా ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి, గుడి చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు మేకల వల్లరాజు, మాజీ కన్వీనర్లు మోటగట్ల శ్రీనివాస్ రెడ్డి, మల్లెల అల్లూరి రెడ్డి , సీనియర్ నాయకులు దేవినేని చలమయ్య, వంకాయలపాటి ఆంజనేయులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రికి స్థాన చలనం తప్పదా..?

పునర్వ్యవస్థీకరణలో కూడాఆయన మంత్రి పదవిని కాపాడుకున్నారు. ఈసందర్భంగా బాలినేని అయిష్టతకు గురికావడంతెలిసిందే. దీనికితోడు జగన్ మద్దతుతో ఆయనకడప జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఇప్పటికీ కొనసాగుతున్నారు. అయితే అనూహ్యంగా నియోజకవర్గంలో కొందరు నాయకులు, సురేష్ పట్ల అసంతృప్తిని వ్యక్తం చేయడం ప్రారంభించారు. వారంతా ఒకటి రెండు సందర్భాల్లో ప్రత్యేకసమావేశాలు కూడా నిర్వహించారు. ముఖ్యంగానియోజకవర్గంలోని సీఎం సామాజిక వర్గానికి చెందిన రెడ్లు కొందరు,సురేష్ కు వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారు. ఐప్యాక్ సర్వే ప్రకారం కూడా మంత్రి సురేష్ నియోజకవర్గంలో ఎదురీత ఈదుతున్నట్లు స్పష్టం అవుతోంది. దీనితో కొత్త ముఖాన్ని రంగంలోకి దించాలని జగన్ భావిస్తున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ క్రమంలోనే బూదాల అజితారావు పేరు తెరపైకి వచ్చింది. అజిత గతంలో ఇదే నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తిరిగి పోటీ చేసేందుకు ప్రయత్నం చేస్తున్న దశలో గూడూరి ఎరిక్షన్ బాబు ఇన్చార్జి గా రంగంలోకి దిగారు. ఆయనకే సీటు అని చంద్రబాబు ప్రకటించడం తో అజితారావు కు ఇక్కడ దారి మూసుకుపోయినట్లే. దీనితో ఆమె ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించారు. ఇదే క్రమంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధిష్టానం కూడా యర్రగొండపాలెం నియోజకవర్గం లో మార్పు అనివార్యం అని భావించి, కొత్తదనం కోసం దృష్టి పెట్టింది. దీనితో అజితారావు అయితే, రెండు సార్లు ఓడిపోయారనే సానుభూతి, టీడీపీ మహిళా నేత ను మోసం చేసిందనే ప్రచారం తో ఎన్నికలకు పోవచ్చని భావిస్తున్నట్లు సమాచారం.త్వరలోనే ఈ వ్యవహారం ఒక కొలిక్కి వస్తుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.








## జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

వివరించారు. ఈ పరీక్షలు ప్రైవేటు ఆస్పత్రిలో చేయించుకుంటే కనీసం రూ.2 వేలు ఖర్చు అవుతుందని , ఉచిత వైద్యంతో పాటు మంచి మందులను కూడా ఉచితంగానే అందిస్తున్నామని తెలిపారు. క్యాంపుల ద్వారా అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు కూడా చేయించనున్నట్లు తెలిపారు. కంటి సంబంధిత వ్యాధులకు కూడా అక్కడికక్కడే సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు.ఎంపీడీవో రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి పేదవాడికి అవసరమైన వైద్యాన్ని కార్పొరేట్ తరహాలో ఉచితంగా అందించాలన్న లక్ష్యం తోనే ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.మండలంలోని బద్వీడు చెర్లోపల్లి నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని విశేష స్పందన లభించిందని ఆయన తెలియజేశారు.ఈ వైద్య శిబిరానికి 600 మంది కూపన్ లు తీసుకోగా మధ్యాహ్నానికి 300 మందికి పైగా ఆరోగ్య పరీక్షలు, మందులు తీసుకున్నట్లు ఎంపీడీవో రాజు కుమార్ తెలియజేశారు.వైద్య శిబిరంను ప్రారంభం నుండి దగ్గరుండి పరిశీలించిన ఆయన ఐసిడిఎస్ కార్యకర్తలు, సచివాలయ సిబ్బందికి తగు సూచనలు చేశారు.అవసరమైతే కొంత ఎక్కువ టైం అయినా పర్వాలేదు అందరికీ చికిత్స నిర్వహించడని డాక్టర్లు కోరారు.అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ స్టాల్ను పరిశీలించి అక్కడి గర్భవతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్ లు మురళీకృష్ణ న్యూరో సర్జన్, అశోక్ రెడ్డి చిన్నపిల్లల డాక్టర్, సునీల్ నాయక్ జనరల్ పెద్దారవీడు ఆరోగ్య కేంద్రం డాక్టర్లు ఎం .వెంకటేశ్వర్లు, జి. రవి వచ్చిన వారికి పరీక్షలు నిర్వహించి ఫ్రీగా మందులు పంపిణీ చేశారు .కార్యక్రమంలో సర్పంచ్ లు ఆకుమల శ్రీనివాసరెడ్డి, కంచర్ల సుబ్బయ్య, డిప్యూటీ తాసిల్దార్ రాజేష్ కుమార్, ఏపీవో సాంబశివరావు, టీఏ రాణి,పంచాయతీ సెక్రెటరీ బాల కోటయ్య వీఆర్వో వెంగల్ రెడ్డి , గ్రామ నాయకులు మూల అల్లురెడ్డి ,బొచ్చు వెంకటేశ్వర్ రెడ్డి, మాదుగుల వెంకటేశ్వర్ రెడ్డి, కంచర్ల కేశయ్య, సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మీ రెడ్డి, నాగార్జున రెడ్డి, మూడ మంచు కొండయ్య, శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు పాల్గొన్నారు.

## దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడుదాం

అగ్ని న్యూస్,మార్కాపురం:రాష్ట్రంలో అరాచక శక్తులు రాజ్యమేలుతున్నాయని, దుర్మార్గపు పాలన అంతమొందాలని టీడీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ పార్టీ నాయకులతో కలిసి ఆయన మంగళవారం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయం ఎదుట కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ సైకో ముఖ్యమంత్రి అని, సైకో పీడ విరగడ కావాలని దేవుని ప్రార్థించామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున, కందుల రామిరెడ్డి, తాళ్ళపల్లి సత్యనారాయణ,నాలి కొండయ్య యాదవ్, కొప్పుల శ్రీనివాసులు, ఆలంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు విడుదల కోసం ప్రత్యేక పూజలు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి నాయకులు యర్రగొండపాలెం మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి, ఆంజనేయ స్వామి, బ్రహ్మం గారి గుడిలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. చంద్రబాబు త్వరగా జైలు నుండి విడుదల కావాలని గ్రామ ప్రజలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు నలగాటి మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి బోడ చెన్న వీరయ్య, సర్పంచ్ బోడ శ్రీశైలపతి నాయుడు, ఎస్టీ సెల్ నాయకులు చెవుల అంజయ్య, మహిళలు, టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాబు విడుదల కావాలని పూజలు



అగ్ని న్యూస్, మార్కాపురం: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి మండల అధ్యక్షుడు జవ్వాజి రామానుజుల రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని దరిమడుగు గ్రామంలో పోలేరమ్మ తల్లి వద్ద మంగళవారం 101 కొబ్బరికాయలుకొట్టారు. మార్కాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జి కందుల నారాయణరెడ్డి ఆదేశాలతో సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేస్తూ ఈ కార్యక్రమం చేపట్టారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీకి అండగా నిలిచి ఈ నిరంకుశ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి రామానుజుల రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి మల్లికార్జునరెడ్డి, జార్జి కాలేజ్ రామానుజుల రెడ్డిముదిరెడ్డి అశోక్ రెడ్డి, నల్లా రెడ్డి కృష్ణారెడ్డి, నల్లారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, గుమ్మ గంగరాజు, పల్లె బోయిన ఎర్రయ్య, గుమ్మ రాముడు, దూదేకుల పేరయ్య, సంపంగుల సుబ్బారావు,బట్టగిరి బలరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సార్... జీతాలు ఎప్పుడిస్తారయ్యా!



అగ్ని న్యూస్,తర్లుపాడు: ఉపాధ్యాయులకు , పెన్షనర్లకు సెప్టెంబర్ నెల జీతాలు వెంటనే చెల్లించాలని ఎస్టియు తర్లుపాడు మండల శాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ముఖ్యమంత్రి సార్ మా జీతాలు ఎప్పుడిస్తారయ్యా అంటూ ఉపాధ్యాయులు ప్రశ్నించారు. మంగళవారం తర్లుపాడు మండలశాఖ ఆధ్వర్యంలో 2023 సంవత్సరం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. జడ్పీహెచ్ఎస్ తర్లుపాడు, మీర్జా పేట, తాడివారిపల్లె, నాగెళ్ళముడుపు, చెన్నారెడ్డి పల్లె ,తుమ్మలచెరువు కలుజువ్వలపాడు ,పోతలపాడు హైస్కూల్లతో పాటు మిగతా ప్రైమరీ స్కూల్లోని 135 మంది ఉపాధ్యాయులచే యూనియన్ సభ్యత్వం నమోదు చేపట్టారు. ఈ నమోదు కార్యక్రమానికి ఎస్టియు రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు కే ఎర్రయ్య హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ అమలు చేయాలని, అలాగే ఉపాధ్యాయులపై పని భారం తగ్గించాలని, అదనపు మొబైల్ యాప్ లను తొలగించి ఉపాధ్యాయుడిని స్వేచ్ఛగా బోధనకు పరిమితం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కర్ణాటక, ఒరిస్సా రాష్ట్రాలలో పండిట్ ట్రైనింగ్ చేసిన 2002 డిఎస్సీ పిఇంది పండిట్లకు పాత పెన్షన్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్టియు తర్లుపాడు మండల శాఖ ప్రధాన కార్యదర్శి కశ్శెట్టి జగన్ బాబు, సంఘ నాయకులు షేక్ మౌలాలి ,ఆర్ తిరుపతిరావు, వి శ్రీనివాసరావు ,హనుమంతరావు, బొప్పరాజు శ్రీనివాసరావు షేక్ నజీర్ అహ్మద్, బి రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు

**- సీఐ భీమా నాయక్**




అగ్ని న్యూస్,మార్కాపురం: యువకులను భ్రమ పెడుతూ అధిక మొత్తంలో డబ్బు సంపాదించవచ్చని ఆశలు రేకెత్తించేలా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ అమాయకులను మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని మార్కాపురం సీఐ భీమా నాయక్ మార్కాపురం మండల ప్రజలను, యువకులను హెచ్చరించారు. ఐ.సి.సి క్రికెట్ ప్రపంచ కప్ 2023 జరుగుతున్న నేపథ్యంలో మండలం లో పోలీస్ నిఘా బలపరచి విస్తృతంగా తనిఖీలు చేయటం జరుగుతుందని, బెట్టింగ్ అంటూ పట్టుపడితే కఠిన చర్యలు తీసుకుంటానని మార్కాపురం సిఐ భీమనాయక్ అన్నారు. అమాయకుల బలహీనతలను ఆసరాగా చేసుకుని ఎవరైనా డబ్బు ఆశ చూపించి క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడినా, నిర్వహించినా, ప్రోత్సహించినా ఉపేక్షించనని హెచ్చరించారు. ఏ.పి జూద చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందని సీఐ భీమా నాయక్ హెచ్చరించారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు కంభం విద్యార్థులు



అగ్ని న్యూస్,కంభం: రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.మాల్యాద్రి,పీడి ఎస్.సుబ్రహ్మణ్యం తెలిపారు. అండర్-17 విభాగంలో ఎస్.శామ్యూల్ వై.ఇస్రాయిల్ ఎంపిక కాగా,అండర్-19 ఫుట్ బాల్ పోటీలకు షేక్.రిజ్వాన్ ఎంపికైననట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

## మందు బాబులకు అడ్డాగా బస్టాండ్



అగ్ని న్యూస్, పొదిలి: మద్యం బాబులకు పొదిలి బస్టాండ్ కేరాఫ్ అడ్రస్ గా మారుతోంది.పూటుగా మద్యం సేవించి ఆర్టీసీ బస్టాండ్ లో మత్తులో జోగుతున్న పరిస్థితి కనిపిస్తుంది.పొదిలి ఆర్టీసీ బస్టాండ్ లో సిబ్బంది మద్యం బాబులను బయటకు పంపాలంటే నానా అవస్థలు పడుతున్న పరిస్థితి.మద్యం బాబుల వలన ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.ఆర్టీసీ అధికారులు స్పందించి మరింత భద్రత పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పంతులు
మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

## మహిళల స్వయం ఉపాధే లక్ష్యం - ఏసి సుధాకర్





అగ్ని న్యూస్, మార్కాపురం: స్వయం సహాయక సంఘాల మహిళలు స్వయం ఉపాధి చేసుకునేలా వారిని ప్రోత్సహించడమే లక్ష్యం అని డి ఆర్ డి ఎ వైయస్సార్ క్రాంతి పదం మార్కాపురం క్లస్టర్ ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ అన్నారు. డ్వాక్రా బజార్ లో మంగళవారం మార్కాపురం, తర్లుపాడు మండలాల లోని డి ఆర్ డి ఎ వైయస్సార్ క్రాంతి పదం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని కోరారు. డ్వాక్రా మహిళలకు రుణాలు మంజూరు చేయించి వారికి స్వయం ఉపాధి పై అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి నెల డి ఆర్డిఏ ద్వారా ప్రభుత్వం అందించే పథకాలలో ప్రతి గ్రామ సంఘం నుండి 100శాతం ప్రోగ్రెస్ ఉండేలా చూసుకోవాలని కోరారు. స్వయం సహాయక సంఘాలు మొబైల్ బుక్ కీపింగ్ లో ప్రతి గ్రామంలో ఏ గ్రేడ్ లో ఉండే విధంగా పనిచేయాలని కోరారు. ప్రతి సంఘ సభ్యురాలికి సంఘ ఆర్థిక లావాదేవీలపై పూర్తి అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి గ్రామ సంఘంలోని సంఘాలలో స్త్రీ నిధి రికవరీ ప్రతి నెల 100 శాతం ఉండేలా సిబ్బంది పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఏపీఎం రమేష్ బాబు, తర్లుపాడు ఏపీఎం డి. పిచ్చయ్య, జిల్లా ఎపిఎం శ్రీనివాసరావు, స్త్రీ నిధి మేనేజర్ సులోచన, ఎల్సి నాగభూషణం, అకౌంటెంట్ నాగమణి, సీసీలు మనోకుమారి, స్వామి, వివోఏలు పాల్గొన్నారు.

## ప్రధాన్ మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ తో గర్భిణీలకు ప్రయోజనం





అగ్ని న్యూస్, గిద్దలూరు:మండలంలోని కృష్ణంశెట్టి పల్లె, సంజీవరాయునిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ . షేక్ నాయబ్ రసూల్, డాక్టర్ సుమయ ఆధ్వర్యంలో ప్రధాన్ మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ వైద్యులు మాట్లాడుతూ ప్రధాన్ మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణీ స్త్రీలకు చాలా ప్రయోజకరంగా మారిందని ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి ప్రతినెల తొమ్మిదో తారీఖున గర్భిణీ స్త్రీలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.ఇందులో అన్ని రకాల రక్త పరీక్షలు బీపీ పరీక్షలు , హిమోగ్లోబిను పరీక్షలు , షుగర్ లెవెల్ , జనరల్ స్క్రీనింగ్ వంటి పరీక్షలు నిర్వహించి వారి అవసరమైన మందులను కూడా ఉచితంగా అందించబడి గర్భిణీలకు పిల్లలు పుట్టేంతవరకు వారి యోగక్షేమాలన్నీ ఈ పథకం ద్వారా చూసుకుంటారని తెలియజేశారు.

## బాబు కోసం మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు



అగ్ని న్యూస్,పెద్దారవీడు: నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మండలం దేవరాజు గట్టు గ్రామం లోనీ మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.చంద్రబాబు త్వరగా జైలు నుండి విడుదల కావాలని, క్షేమంగా,ఆయురారోగ్యాలతో ఉండాలని టిడిపి నాయకులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.కార్యక్రమంలో పెద్దారవీడు మండల పార్టీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, గొట్టం శ్రీనివాస్ రెడ్డి, గుమ్మ గంగరాజు, జడ్డ రవి, షేక్. మాబు, లింగాల అబ్రహం, ఇండ్ల రామకృష్ణ రెడ్డి, దండ వెంకటేశ్వర రెడ్డి, గోదాపు సత్యం, తిరుమల రెడ్డి వెంకట రెడ్డి, షేక్. అబ్దుల్లా, ఖాసిం పీరా, సయ్యద్ నాసర్ అహ్మద్, మహబూబ్ బాషా, షేక్. సుభాని, షేక్. ఖాజా, రాగాల ఈశ్వర్, కార్తిక్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ కు వ్యక్తి మృతి



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: మండలంలోని అన్నసముద్రం రెవిన్యూ పరిధిలోనీ పొలాల్లో విద్యుత్ షాక్‌కు గురై రైతు వీరారెడ్డి (65) అక్కడికక్కడే మృతి చెందాడు.వివరాల ప్రకారం పుల్లలచెరువు మండలం ఐటి వరం గ్రామానికి చెందిన దగ్గుల వీరారెడ్డి విద్యుత్ షాక్ కు గురయ్యారు.



# ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటాం

## - మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల

అగ్ని న్యూస్, మార్కాపురం: సైకో ముఖ్యమంత్రి జగన్ పై ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటామని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని తర్లుపాడు రోడ్ లోని నిరాహారదీక్ష శిబిరం వద్ద మంగళవారం కందుల ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసులో 27 కోట్ల అవినీతి జరిగిందని సిఐడి అధికారులు అంటున్నారని, తెలుగుదేశం పార్టీ ఎకౌంట్ కు జమ అయిన ఆ మొత్తం పార్టీకి విరాళాల రూపంలో వచ్చాయని అన్నారు. వైసిపి ఎకౌంటుకు 300 కోట్ల రూపాయలు పైబడి డబ్బులు వచ్చాయి అని, అవి ఏ విధంగా వచ్చాయో చెప్పాలని ప్రశ్నించారు. దేశంలోని రాజకీయ పార్టీలన్నిటికీ విరాళాలు వస్తాయని అలా అయితే అన్ని పార్టీలు అవినీతికి పాల్పడ్డట్టేనని వైసిపి నాయకులు ఒప్పుకుంటారా అని ప్రశ్నించారు.గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఫైబర్‌గ్రిడ్ ను 320 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఏర్పాటు చేశారని, అయితే దానిమీద 900 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి వచ్చిందని ఇక అవినీతికి ఆస్కారం ఎక్కడని ఆయన ప్రశ్నించారు. అన్యాయంగా తప్పుడు కేసులు బనాయించారని ఆరోపించారు.ఇక కృష్ణ నది జలాల పంపిణీ విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తూ తెలంగాణకు అనుకూలంగా నీటి కేటాయింపులు చేపట్టారని, వైసిపి నాయకులు కోడి కత్తి కేసు, వివేకానంద రెడ్డి హత్య కేసు నుండి బయటపడుటకు కేంద్ర ప్రభుత్వానికి సాగిలపడ్డారని ఆంధ్రుల ఆత్మగౌరవంను ఢిల్లీ వీధుల్లో తాకట్టు పెట్టారు అని విమర్శించారు.చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో తెలుగుదేశం నాయకులు తాళ్ళపల్లి సత్యనారాయణ, మౌలాలి, కొప్పుల శ్రీనివాస్,పిన్నిక శివ, అంజన్ సింగ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగులకు సమాన హక్కులు



అగ్ని న్యూస్, గిద్దలూరు:ప్రపంచ మానసిక వికలాంగుల దినోత్సవం సందర్భంగా రాచర్ల రోడ్ లో ని ఆది ఆంధ్ర మానసిక ప్రత్యేక పాఠశాల నందు న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలోకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.దేవేంద్రారెడ్డి పాల్గొన్నారు. మానసిక వికలాంగులకు కూడా ఆస్తిలో సమాన హక్కులు ఉన్నాయని తెలిపారు.వాళ్లకు కావలసిన మందుల గురించి అడిగి తెలుసుకున్నారు.వీళ్ళను చిన్నపిల్లల లాగా జాగ్రత్తగా చూసుకోవాలని పాఠశాల పరిసర ప్రాంతాలు చాలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి. సీతారామయ్య,జిల్లా వి ఆర్.ఓ ల అధ్యక్షులు వై.పి. రంగయ్య, న్యాయవాదులు యస్.వి.నాగేంద్ర బాబు,కె.రవి ప్రకాష్ బాబు,ఎం.పిచ్చయ్య,పారా లీగల్ వాలంటీర్ అద్దంకి.మధుసూధనరావు పాఠశాల ప్రిన్సిపల్ ఇ.గోపాల్ రెడ్డి,వి ఆర్ ఓ. రామలింగయ్య పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## బెట్టింగ్ రాయుళ్లు జాగ్రత్త




అగ్ని న్యూస్, కంభం:యువకులను బ్రమ పెడుతూ అధిక మొత్తంలో డబ్బు సంపాదించవచ్చుని ఆశలు రేకెత్తించేలా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ అమాయకులను మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని కంభం ఎస్సై పులి.రాజేష్ ,స్థానిక మండల ప్రజలను, యువకులను హెచ్చరించారు. ఐ.సి.సి క్రికెట్ ప్రపంచ కప్ 2023 నేపథ్యంలో మండలం లో పోలీస్ నిఘా బలపరచి విస్తృతంగా తనిఖీలు చేయటం జరుగుతుందనిబెట్టింగ్ అంటూ పట్టుపడితే కఠిన చర్యలు తీసుకుంటానని ఎస్సై పులి.రాజేష్ అన్నారు. అమాయకుల బలహీనతలను ఆసరాగా చేసుకుని ఎవరైనా డబ్బు ఆశ చూపించి క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడినా,నిర్వహించినా, ప్రోత్సహించినా ఉపేక్షించనని హెచ్చరించారు. ఏ.పి జూద చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేయడంజరుగుతుందని ఎస్సై పులి.రాజేష్ అన్నారు.

## ఎన్ని కేసులు పెట్టిన భయపడేదెలేదు

### - ప్రజా క్షేత్రంలో తెల్చుకుంటం

### - యర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జ్ గూడూరి




అగ్ని న్యూస్,పెద్దారవీడు:ఓటమి బాయం తోనే సీఎం జగన్ వ్యవస్థల్ని అడ్డుపెట్టుకొని చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులతో రాజకీయ కక్ష సాధిస్తున్నారని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గూడురి ఎరిక్షన్ బాబు విమర్శించారు. స్కిల్ డెవలప్మెంట్, ఇన్నర్ రింగ్ రోడ్ , ఫైబర్ గ్రిడ్ అంటూ ఒక దాని తర్వాత ఒక కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు.స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎలాంటి అవినీతి జరగకున్నా, కేవలం రాజకీయ కుట్ర తోటి అక్రమ కేసులు మోపారని మండిపడ్డారు. వ్యవస్థల్ని మేనేజ్ చేసి చంద్ర బాబు నాయుడు కి బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నారన్నారు. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబు కి బెయిల్ ఇప్పించి బయటకు రప్పించారని గుర్తుచేశారు.వైసీపీ పాలనలో నేరస్థులు బయట తిరుగుతున్నారు, నిరపరాదులు జైల్ లో ఉంటున్నారని విమర్శించారు.రేపటి నుంచి బాబు తో నేను బాబుకు తోడుగా ఒక నియంత పై పోరాటం కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్తాం అని అన్నారువిలేకరుల సమావేశంలో గుమ్మ గంగరాజు, గొట్టం శ్రీనివాస్ రెడ్డి,జడ్డా రవి, మెట్టు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)